శ్రీ సూర్యనారాయణ శతకము

S.No 309.

13268

శ్రీరస్తు

శ్రీమతేరామానుజాయనమః



శ్రీ సూర్యనారాయణ శతకము

ఇది

శ్రీసీతారామభద్ర వరప్రసాదలబ్ధ కవితా ధురీణుండును

పల్నాడుతాలూకా ముట్లూరిపురీనివాసుండును

శుక్లయజుర్వేదియు నరకృతివర్జని వాఁడగు-

వేదాంతం శేషాచార్యకవిచే

రచియింపఁబడినది.

పత్తిపాటి రామకృష్ణయ్య అంమన్నబసవర్సుగారి స్వకీయ

భారతీవిలాస ముద్రాక్షరశాలయందు ముద్రింపించి

గ్రంథకర్తచే ప్రచురింపఁబడినది.

నర్సారావుపేట.

మొదటికూర్పు

19—1913

శ్రీ సూర్యనారాయణ శతకము

శ్రీరస్తు

శ్రీ సీతారామాభ్యాం నమః

౧॥ శ్రీఛాయామోహప్రాణేశ్వరా - భక్తజన చిత్త జలజసుధాకరా

శ్రీచిన్మయదేవ - సుందర సగిలోనగు శ్రీసూర్యనారాయణా॥

౨॥ నిద్రలేచి దిక్కులెదలు - సంసార - నీరధిలో మునుగుచుంటి।

క్షుద్రుడను నన్ను - బ్రోవవే - భద్రముగ శ్రీసూర్యనారాయణా॥

౩॥ ప్రొద్దునపూరికొలుచ్చుచు। క్షణమైన। నద్దికతో మిమ్ము దలచని।

బుద్ధిహీనుడనైన - నన్ను। బ్రోవవే శ్రీసూర్యనారాయణా॥

౪॥ అక్షులంబుల నెఱిగియు। జగి ప్రత్యక్ష। నచటి నిగ జాలని।

చక్షుర్ హీనుడను - నేను - సాకవే శ్రీసూర్యనారాయణా॥

౫॥ గంగయమున సరస్వతీ - నమ్మలేక - సంగమంబులో మధ్యను।

పొంగుచిత్కళ జూపి - నన్ను - పోషించు శ్రీసూర్యనారాయణా॥

౬॥ సత్తుచిత్తుల నెఱచిన - నందమగు - సచ్చిదానంద స్వరూప।

చిత్తుగను నా పాప - మణచి - సాకవే శ్రీసూర్యనారాయణా॥

౭॥ కామమదమాత్సర్య క్రోధ - లోభాది - కఠినమగు నరిత్రాళ్లను।

నామనవి గైకొని - నియును - నరకవే శ్రీసూర్యనారాయణా॥

౮॥ పంచభౌతిక దేహము - సృష్టించ - సంచితము త్రాయ నొకనుంచు।

పంచవింశతి యుంచుహరి। నన్ను - పాలించు శ్రీసూర్యనారాయణా

౯॥ భ్రమమనుక్షి సౌఖ్యచయములూ - ద్రోచి ఫలవిముఖ విజ్ఞానిగ నెటి

విమలకై వల్య - సిద్ధి - వేయొసగు శ్రీసూర్యనారాయణా॥

౧౦॥ సాధనచతుష్టయసంపద-దెలియకను- శమదమములను బూనక ।
బాధపడుచు - జ్ఞానిని - బాలించు శ్రీసూర్యనారాయణా ॥

౧౧॥ పొలుపుగనుఘనప్రకృతిని -పంచవక్త్ర- ములభస్మము సేయకా
కలిమాయలో-బడినన్ను - గావవే శ్రీసూర్యనారాయణా ॥

౧౨॥ ఆశపాశములఃకట్టి - బహుజీవ - హంతపనులనుజేసియు।
గాశిజెందెడి -నన్నును - గరుణించు శ్రీసూర్యనారాయణా ॥

౧౩॥ పొరుగిండ్లకునుబోవుచు - ముచ్చట్లు - పోట్లాటలునుజేయుచు ।
దురితములతులదూగు - నన్ను-గరుణించు శ్రీసూర్యనారాయణా

౧౪॥ ఎన్నెన్నొజన్మములుయెత్తి-మిముదలచ-కున్నదున్ననునాకును।
నున్నజన్మమగు - పదవి - జూపవే శ్రీసూర్యనారాయణా ॥

౧౫॥ చిత్తసుద్ధియులేకను - హరిహరుల - బత్తిగలుగకపాపినై ।
మత్తకరివలెదిరుగు - నన్ను - మనుపవే శ్రీసూర్యనారాయణా

౧౬॥ పుట్టిగిట్టుచుచాలగా - నరకముల - బొందుయమబాధలకును
తట్టుకొనజాల - నన్ను - దరిజేర్చు శ్రీసూర్యనారాయణా ॥

౧౭॥ పంచవిధములవృత్తులు - మహా - పాతకములనులోనుగా ।
సంచితాదులనణచి - నన్ను - సాకవే శ్రీసూర్యనారాయణా ॥

౧౮॥ జ్ఞానాగ్నినిమొసగియు - నాదురితా - జ్ఞానమను కడవిని ।
మానకనుభస్మమొన-రించి -మముబ్రోవు శ్రీసూర్యనారాయణా ॥

౧౯॥ మనసుబుద్ధినిగొనియును - బుద్ధిచే-ఘన దర్శనముగొనియును
మొనరక్రమమున - నెదిగితే -గనబడెడి శ్రీసూర్యనారాయణా

౨౦ సాంఖ్యాద్యష్టాంగయోగము -లనునేర్చి।శమదమంబులబూనిన
సాంఖ్యునిగనను - జేసియు - సాకవే శ్రీసూర్యనారాయణా ॥

౨౧॥ మాయసంసారాబ్ధిలో-మునుగుచును-మరికష్టములనొందుచు।
బాయుదరిగనని - నన్ను - బాలించు శ్రీసూర్యనారాయణా ॥

౨౨॥ చిత్తమునభక్తి లేక - శ్రీవిష్ణు - సేవసేయకఖలుడనౌ -
మత్తుడనునైన - నన్ను - మనుపవే శ్రీసూర్య ॥

౨3 దాలిగుంతలో ధమకం-బున్నట్లు-తమకధలినుచు దాలియు విడిచిన
చాలగాదానివలెదిరుగు - నన్ను-సాకవే శ్రీ సూర్యనారాయణా

౨౪॥ దానధర్మములు లేక - పరహింస - బూనిజేసెడి పాపినై ।
జ్ఞానహీనునిగనున్న-నన్ను-సాకవే శ్రీసూర్యనారాయణా ॥

౨౫॥ స్నానజపతపఃస్థలు - మీభజన - మానిపాపపుపనులను ।
వేనవేలుగజేయు - నన్ను - వేబ్రోవు శ్రీసూర్యనారాయణా॥

౨౬॥ తరుచుగఘనమాయను-పంచవ - క్త్రములభస్మముసేయక ।
నరకములబడితల్ల - డిల్లు - ననుబ్రోవు శ్రీసూర్యనారాయణా ॥

౨౭॥ ఐదువ్రేళ్లనుగలిగిన - నైదైదు - లైనకొమ్మలచెట్టుపై ।
నైదుపిట్టల-కందని - యాపండొసగు శ్రీసూర్యనారాయణా ॥

౨౮ ఉదరపోషణకొరకును - గడునబద్ధా - లుడివిపాపవుమూటను ।
బెదరకనువడిగట్టు - నన్ను, వేబ్రోవు శ్రీసూర్యనారాయణ ॥

౨౯ నాశమొందుశరీరము - నాయాత్మ - నాశమొందదుగావున ।
శ్రీశుసముఖముజేర్చు - నన్ను-స్థిరముగను శ్రీసూర్యనారాయణా ॥

30 అధ్యాత్మికాదిదుఃఖములచే - సంసారాబ్ధిలో బాధపడునన్ను ।
తధ్యముగనీభక్తి - తరణిచే - దాటించు శ్రీసూర్యనారాయణా ॥

3౧ రాగద్వేషదూరుడనయ్యు-మఱియును-వేగనింద్రియములగెలచి
బాగుగామిముదలచు - నట్లు - వాకివ్వు శ్రీసూర్యనారాయణ ॥

3౨ కాలపాశములేసియు - యమభటులు - కట్టిప్రాణముదీయువేళ ।
నీలీలలనుమఱతు - నేమొ - నేలవే శ్రీసూర్యనారాయణ ॥

33 గతిలేక పొట్టకొఱకు - నీచమౌ - మతములనుబట్టితిరుగు ।
పతితుండనైన - నన్ను - పాలించు శ్రీసూర్యనారాయణా ॥

3౪ సంసారయ చేతనులోకులు-తమ యాత్మ-తాము దెలియక పాపులౌ।
ఘోరమాయాతీతు గ-నను జేయు-మఖిలేశ శ్రీసూర్యనారాయణా

3౫ అలరబాల్యావస్థలు-తనువునకు-గలుగు నాత్మకు గలుగ ననుచు
గనియుజ్ఞానులు మోహ - పడరు-తనువునకు శ్రీసూర్యనారాయణా

3౬ శీతోష్ణసుఖదుఃఖములకు - చింతిలరు - జెందరెప్పు సుజ్ఞానులు
పాతకులమగు - నన్నును - పాలించు శ్రీసూర్యనారాయణా ॥

3౭ దానధర్మములు లేక - యెటువంటి - జ్ఞానయోగులైన నేను।
గానలేరల - ముక్తిని - పుట్టినను శ్రీసూర్యనారాయణా ॥

3౮ పత్యబుద్ధిమనుబట్టక - నట బ్రహ్మ - నేత్రులకును ముక్తి।
గతిలేదుగా - నన్ను - గాపాడు శ్రీసూర్యనారాయణా ॥

3౯ తానుదమ్పటోగెటుల - కామాది - తామసగుణబులడంచి।
జ్ఞానమునను ముక్తి - గలుగు - మనుజునకు శ్రీసూర్యనారాయణా॥

౪౦ మరణకాలమునందున - విడువలేరు-మానవులకును మోక్షము
కరతలామలక - మగును - పుట్టినను శ్రీసూర్యనారాయణా ॥

౪౧ ఇంద్రియగోచరము గాని - బుద్ధిచే - నేసుఖమొ యాసుఖా।
నందమునుగాంచు - జ్ఞాని - నయమగను శ్రీసూర్యనారాయణా

౪౨ పరులధనములుగోరియు - బహుపాప - పనులు మిక్కిలి జేసియు।
దురితములతులదూగు-నన్ను-గరుణించు శ్రీసూర్యనారాయణా॥

౪3 ఎనుబదినాలుగులక్షల - యోనులకు - నుపరం బుట్టుచుగిట్టుచు।
ఘనదుఃఖముల నుండు-నన్ను-గడతేర్చు శ్రీసూర్యనారాయణా॥

౪౪ ధనమదాంధుడనగుచును - పాపములు - దరుచుగను జేసి నేను।
నినుశరణుజొచ్చి - తిపుడు - నను నేలు శ్రీసూర్యనారాయణా॥

౪౫ వావివరుసలుదప్పియు - వర్తించు - పాపాత్ముడనైన నన్ను।
పావనునిగా - జేసియు - బ్రోవవే శ్రీసూర్యనారాయణా ॥

౦ వికుచునదినూడ్చునదియు-కాల్చునది-తరుగునదియునూరునదియు
పరగనివిపంచ - నూనాది - పాపములు శ్రీసూర్యనారాయణా

౧ వేదశాస్త్రోక్తముగను - కులధర్మ - విధికర్మలనుజేయఁడేని ।
బాధయగునరక - ములను - బనుచుందు శ్రీసూర్యనారాయణా

౨ కర్మఫలవిముఖులగుచు - జ్ఞానులును - కర్మజేసియుముక్తిగనిరి
కర్మచేయనివాఁడు - ముక్తి - గనలేఁడు శ్రీసూర్యనారాయణా ॥

3 మరికిగర్భములోపల - మురుగుచును - పుట్టిగిట్టుచుచాలగర్భ ।
నరకములబడ - జాలనూ - నెన్నేలు శ్రీసూర్యనారాయణా ॥

౪ ఆగామిప్రాలబ్ధము - లను కర్మ - లను ద్రుంచిమఱియునాకు ।
భోగమగుముక్తి - నొసగి- బ్రోవవే శ్రీసూర్యనారాయణా ॥

౫ గుణమునకునాదియై - నిర్గుణంబు - నకు నాద్యుఁడునగుచును ।
ప్రణవస్వరూపమగు - దేవ - పాలించు శ్రీసూర్యనారాయణా ॥

౬ తననుదనయందునునిల్పెడు - ననువునా - ఘనబుద్ధిపై వెలిగెటి ॥
ఘనసనాతనదేవ - నన్ను - గావవె శ్రీసూర్యనారాయణా ॥

౭ పంచముద్రలుబట్టియు - చిత్కళల - మించిగనుభక్తులకును ।
గాంచనగుపరబ్రహ్మ -మాకు - గనబడవె శ్రీసూర్యనారాయణా

౮ నేమాయమృత్యువునోట - నుండియును-నీమహుగుజొచ్చినాను
యామాయమునుద్రుంచి - నన్ను - హపిఁంచు ॥ శ్రీసూర్య ॥

౯ శివవిష్ణుబ్రహ్మాదుల - దూషణలు - జేసియచ్చులుగూర్చెటి।
కవులబహుశిక్షించు - దేవ - గావుసను శ్రీసూర్యనారాయణా॥

౫౦ హేతురహితగుకర్తవు - బహుభోక్త - హిరణ్యోదరసత్యవు ।
భూతస్రష్టగు - నీశవు - బ్రోవునను శ్రీసూర్యనారాయణా ॥

౫౧ శబ్దాంబరములరెంటి-గనుగొన్న-చారుబ్రహ్మములుగుణోత్తర
శబ్దబ్రహ్మమునైన - నీవు - సాకుమము శ్రీసూర్యనారాయణా॥

౮౨ సత్యశమదమశీలము - లనుచారు - సోపానములనిచ్చెన ।
సత్యేశనాకో - సగియు - సాకవే శ్రీసూర్యనారాయణా ॥

౮౩ వివస్త్రయోషి విపులీమును - నగ్నునిని - వీక్షించు యఘులతలను।
భవబంధముల - ద్రుంచినన్ను - పాలించు శ్రీసూర్యనారాయణా

౮౪ ఉదయాస్తమానములను - నిద్రచే - నుంచుగర్వితుడనైనా।
పృథుపాపములగాంచి - నన్ను - వేబ్రోవు శ్రీసూర్యనారాయణా

౮౫ వేదాంతవిదులుదలచు - సహస్రాక్షు - వేదవేద్యసురేశనీ ।
పాదభక్తియు నొసగు - నాకు - ధన్యముగ శ్రీసూర్యనారాయణా

౮౬ సహస్రాక్షుడవవ్యయుడవు - పరముడవు - సహస్రశీర్షుండవైన
సహస్రకరనను - నిరతము - సాకవే శ్రీసూర్యనారాయణా ॥

౮౭ పరముడవుపరుడవు - శ్రీహరివి - పరంజ్యోతివినైననీ ।
శరణుజొచ్చితిని - నాకు - పరమొసగు శ్రీసూర్యనారాయణా ॥

౮౮ పరబ్రహ్మమునవికృతియు-పరశివము-వైకుంఠమునసనాతనమగు।
పరమపదమొసగు - నాకు - ధన్యముగ శ్రీసూర్యనారాయణా॥

౮౯ క్షరమయ్యిరువదియునాల్గున-క్షరములకు-క్షరభావమునులేనియు
క్షరమగునీదర్శన - నంబు - గనపరచు శ్రీసూర్యనారాయణా ॥

౯౦ అకలంకమనామయం - బవ్యయం - బమృతంబువిజ్ఞేయము ।
సుకృతంబుసగుపదవి-మాకు-యిక నొసగు శ్రీసూర్యనారాయణా॥

౯౧ సర్వమంమననీవుయుండి-జగములను-సర్వమునునీయందునునిచి।
సర్వాత్మవగుదేవ - నన్ను - సాకవే శ్రీసూర్యనారాయణా ॥

౯౨ బ్రహ్మజ్ఞానులుయోగులు - సాధులును- వరపుణ్యులునుగాంచు
బ్రహ్మానందమొసగు- నాకు - ధన్యముగ శ్రీసూర్యనారాయణా

౯౩ విశ్వభావనవేదవేద్య - సర్వేశ - విశ్వేశ్వరనిరంజన ।
విశ్వరక్షణదేవ - నన్ను - వేబ్రోవు శ్రీసూర్యనారాయణా ॥

౪౬ దేహమేస్థిరమనుచును - దెలిసినే - మోహాంధకారముననను ।
ద్రోహములుజేసి - నాను - బ్రోవవే శ్రీసూర్యనారాయణా ॥
౪౭ గురువుగురువనుచువచ్చి - ద్రవ్యమును -గొనుటయేగానిముక్తి
గురుతుదెలుపనిగురువు-గురువే-గురుతుగను శ్రీసూర్యనారాయణా ॥
౪౮ గురువుచేనుపదేశము - నెఱిదకను - గురుకీలకముదెలియకా
గురుదూరుశిష్యులు - శిష్యులే-గురుతుగను శ్రీసూర్యనారాయణా
౪౯ ఈజన్మమందెగాని - మోక్షపుఁక - నేజన్మమందు లేదు ।
ధీజనులున - జ్ఞానులై - చెపు మరిల శ్రీసూర్యనారాయణా
౫౦ మళ్ళీజన్మమటన్నను - నాగుండె - ఝల్లుమనుచున్నది ।
భల్లెగర్భపు - నరకము - బడజాల శ్రీసూర్యనారాయణా ॥
౫౧ తీర్థయాత్రలుబోయిన - మీాధజన - ధీరభక్తితో జేయక ।
సార్థకంబును - గలుగునే - జనులకును శ్రీసూర్యనారాయణా ॥
౫౨ గడ్డాలుజడలుపెంచి - కాషాయ - గుడ్డగట్టినజ్ఞానియగునే ।
దొడ్డగాచిత్త - శుద్ధిలేక - దుర్జనుడు శ్రీసూర్యనారాయణా ॥
౫౩ కోపమేపాపమనుచు - శాంతుడై - కోపమునులేనివాఁడు ।
తాపసియును - జ్ఞానియు - తత్వమున శ్రీసూర్యనారాయణా ॥
౫౪ తనను తానెరుగునేని - దనలోన - గనపడును భగవంతుడు ।
తనను తానెరుగ - కున్న - గనుగొనునె శ్రీసూర్యనారాయణా ॥
౫౫ ఎట్టిపాపాత్ముడైన - మిముదలచి - పుట్టిగాపుణ్యుడగును ।
ఘట్టిపరుసముసోకి-యినుము - కనకమగు శ్రీసూర్యనారాయణా
౫౬ రజస్తమోగుణలతలజిక్కి - వైరాగ్య - రమ్యదాత్రము లేకను
గజిబిజిగదుఃఖపడు - నన్ను - గరుణించు శ్రీసూర్యనారాయణా
౫౭ ఘనమాయాప్రకృతిని - పంచవ - క్త్రములభస్మముసేయక ।
అనయమునుకష్ట - పడెడి-నను గావు శ్రీసూర్యనారాయణా

౫౮ ఆదిమధ్యమునంతము - లేనట్టి - నవ్యయుఁడవచ్యుతుడవు ।
ఆదిదేవుఁడ - వీవునా - కమృతమొసఁగు శ్రీసూర్యనారాయణా ॥

౫౯ ప్రకృతులనుదొంగినిన్ను - గనుగొనిన - బహుళవివేకదృఢత
సుకృతియగుపదవి - మాకు - జూపవే శ్రీసూర్యనారాయణా ॥

౬౦ తానుప్రకృతియు బ్రకృతియు - ననయందు-దనరినిల్పునునిల్చిన
దానవికృతియుజెంద - కున్న - తాముగను శ్రీసూర్యనారాయణా

౬౧ పొరుగుజగడాలువినను - పరుగెత్తి - పోయివినుచుండెదరుగాని
హరికథలువిన - బోవరు - నల్పులును శ్రీసూర్యనారాయణా ॥

౬౨ పొట్టకొరకై నీచుల - యాచించి - గట్టిపాపపుమూటను ।
గట్టుకొనిమిము - వేడితి - గావవే శ్రీసూర్యనారాయణా ॥

౬౩ ఆదాయములనువదలి - యాముష్మికా - యైహికసుఖములగోరక
నీదర్శనముగోరు - భక్తు - లెన్నగడెదరు శ్రీసూర్యనారాయణా ॥

౬౪ మెలఁగునిరువదినాలుగు - తత్వముల మీఁదజీవుఁడుజీవపై ।
గలిగివెలిగెడు - దేవుని - గనబరచు శ్రీసూర్యనారాయణా ॥

౬౫ శరణుజొచ్చినవాడను - నాపూర్వ - దురితకర్మములనణఁచి ।
నరవినుతవై - కుంఠము - నాకొసఁగు శ్రీసూర్యనారాయణా ॥

౬౬ ఏలఛీయిక జన్మము - హరిభజన - లోలుడనునటుమనేను ।
మేలుజెందెద - ననుముదలతు - నాలోన శ్రీసూర్యనారాయణా ॥

౬౭ సంసారముఁ జేస్తుఁ - బద్మ - దళగతజలబిందువులరీతినుండు
సంసారియేరాజ - యోగి - చక్కఁగను శ్రీసూర్యనారాయణా

౬౮ యోగములునెన్నియైన - నీరాజ-యోగముకుసరియుగావు ॥
భోగముగనుయోగి-జేరు-మోక్షమును శ్రీసూర్యనారాయణా

౬౯ పంచవిధములప్రకృతిచే - జిక్కిమీ - పదశరణుజొచ్చితినినా ।
పంచసూనాదిపాప - ములను - బాపవే శ్రీసూర్యనారాయణా ॥

౯౪ ఆదిపురుషాచ్యుతయీశ్వర - పరమేశ - వేదమయగురుఁడవగుచు।
పాదధర్మన మొసగి - మమ్ము - పాలించు శ్రీసూర్యనారాయణా॥

౯౫ వేదయజ్ఞతపస్సుదాన - ధర్మముల - విధికిఁగలపుణ్యఫలము ।
నాదరణతోఁ జూచు - నొసగి - పాలించు శ్రీసూర్యనారాయణా

౯౬ ఆపదలొందు వాఁడు దెలియ - గనువాఁడు - నాత్మజ్ఞానధన కాముఁడు
యీపగిది భక్తులలో - జ్ఞాని - నెక్కువను శ్రీసూర్యనారాయణా॥

౯౭ ఏ పుణ్యకార్యము జేసినైన - శ్రీహరికి - నెవఁడు సమర్పణజేయఁడో ।
యాఫలము వాఁడు - గనక - వ్యర్థుఁడగు శ్రీసూర్యనారాయణా

౯౮ ఏ దేవునిధ్యానముననో - మరణమున - నా దేవురూప మొందు -
మాధవుని దలచ - కన్న - మతిబుట్టు శ్రీసూర్యనారాయణా

౯౯ నారాయణుని మరణమందు - దలచు యా - నరుఁడు పిక జన్మ లేని ॥
చాఁడు మోక్షము - గాంచును - సంతతము శ్రీసూర్యనారాయణా

౧౦౦ ॥తనను తాఁబొగడుకొనుచు - నితరులను - ఘనముగా నిందజేయు
ఘనమదాంధుఁడు నరకములను - గనుచుండు శ్రీసూర్యనారాయణా

౧౦౧ ॥సత్యసంధవిరాట్పురుష - పరబ్రహ్మ - సాధుజనహృదయములోల
సత్యశీలములొసఁగు - మాకు - సర్వేశ శ్రీసూర్యనారాయణా ॥

౧౦౨॥ సర్వలోకములదేవ - సత్యేశ - సర్వలోకములవిధన ।
సర్వలోకత్రాణ - నన్ను - సాకవే శ్రీసూర్యనారాయణా ॥

౧౦౩॥ సర్వధర్మజ్ఞ దేవ - లోకేశ - సర్వసాక్షిసహస్రకిరణ ॥
సర్వసంపదలు - నాకు - జతగూర్చు శ్రీసూర్యనారాయణా

౧౦౪॥ దానమంత్రగృహచ్ఛిద్రం - యాయుస్సు - ద్రవ్య మానధనంగమం
మానావమానములు - దాచితే - మంచిదగు శ్రీసూర్యనారాయణా

౧౦౫॥ చిదచిదానందమూర్తి - వైకుంఠ - చిన్మయాత్మ నిరంజన ।
కదనజయపురమేశ - నన్ను - గావవే శ్రీసూర్యనారాయణా ॥

౧౦౬॥ జానెనుపొట్టకొఱకు - పాపములు - వేనవేలుగ జేసినట్టి।
జ్ఞానహీనుడనైన - నన్ను - గావవే శ్రీసూర్యనారాయణా॥

౧౦౭॥ శుద్ధనిర్గుణబ్రహ్మమూర్తి - పరమేశ - సుపిమత్రిమూర్తిస్వరూప
వృద్ధిగనుబోషించు - నన్ను - నెల్లపుడు శ్రీసూర్యనారాయణా॥

౧౦౮॥ శరణుజ్యోతిస్వరూప - గురురూప - శరణుభక్తజనరక్షక।
శరణులోకేశ - దేవ - శరణిపుడు శ్రీసూర్యనారాయణా।

౧౦౯॥ సాధుశ్రీయీశతకము - భక్తితో - మాధవునకుసమర్పణ జేసిన
వేదాంతం శేషాచార్య - కవిని - బ్రోవు శ్రీసూర్యనారాయణా॥

౧౧౦॥ ఈసూర్యనారాయణ - శతకమును - నెవ్వరైనజదివినవినిన।
వ్రాసినభక్తుల - కోర్కెల - ఫలమొసగు శ్రీసూర్యనారాయణా॥

తే॥ వరపరీథావినామసంవత్సరమునశాలివాహనశకగతచంద్రహస్తి
శ్రీణిచత్వారివత్సర దివ్యమాఖ మాసమునశతకంబును జేసినాడ

గద్య

శ్రీసీతారామ భద్రకరుణా కలిత కటాక్ష వీక్షాసమాసాదిత చతు
ర్విధాన పద్యకవితాధురీణ వేదాంత వంశ పయఃపారావారరా
కాసుధాకర కాత్యాయనీసూత్ర శ్రీవత్సగోత్ర రామాచార్య
లక్ష్మమాంబపుత్ర శేషాచార్య ప్రణీతంబైన.

శ్రీసూర్యనారాయణ శతకము

సంపూర్ణము

——(o)——

శ్రీసూర్యనారాయణార్పణమస్తు